**TEACHER'S ACTIVITY REPORT 2019- 2020**

**FACULTY: TELUGU**

**DEPARTMENT/ COMMITTEE : TELUGU/ TELUGU BHASHA PARISHIT**

**IQAC ACTIVITY No: SVC/2019-20/TEL/SOC/1**

| **NAME OF THE ACTIVITY: ANDHRI Telugu Wall Magazine / Edition 1 softcopy released** | | | |
|---|---|---|---|
| **DATE** | **FACULTY** | **DEPARTMENT/COMMITTEE** | **COORDINATOR NAME** |
| **27.10.2019** | **TELUGU** | **TELUGU/ TELUGU BHASHA PARISHIT** | **DR.E. MURALIDHARA RAO & DR. SIRISHA E** |
| **TIME** | **VENUE** | **NUMBER OF PARTICIPANTS** | **NATURE: Outdoor/Indoor** |
| **10 AM** | | **60 students** | **INDOOR** |
| **SUPPORT/ASSISTANCE:** | | | |

BRIEF INFORMATION ABOUT THE ACTIVITY (**CRITERION NO. -** ): V

| | |
|---|---|
| TOPIC/SUBJECT OF THE ACTIVITY | **Andhri Magazine (Edition1) softcopy released**<br><br>**Index in Andhri Magazine (Edition1)**<br>Six Students wrote Telugu articles in Andhri Magazine (edition1) in the department of Telugu.<br><br>**Name of the student - Articles**<br>1. Monish K (IIB.A.Hons) - Sogasu Chudataramaa<br>2. Lova raju B (IIB.A.Hons) - Aay memu Godarollamandi<br>3. Sai Hemasri K (IIB.A.Prog) - Neti Vidyardulam<br>4. Manpreet N (IIB.A.Prog) - kavitaa Pada kusumam<br>5. Venkata Siva Ram Pandey (IIB.A.Hons) - Naa spurti<br>6. Lova raju B (IIB.A.Hons) - Golkonda Yatra |
| OBJECTIVES | |
| METHODOLOGY | |
| OUTCOMES | |

**PROOFS & DOCUMENTS ATTACHED (Tick mark the proofs attached):**


| | | | | |
|---|---|---|---|---|
| Notice &Letters | **Student list of participation 60** | **Activity report** | **Photos** | Feedback form |
| **Feedback analysis** | News clip with details | Certificate | Any other : attached magazine softcopy | |

| | | |
|---|---|---|
| IQAC Document No **SVC/2019-20/TEL/SOC/1** | Criterion No **V** | Metric No: |
| Departmental file no | IQAC file No; | |

| NAME OF TEACHER & SIGNATURE | NAME OF HEAD/ COMMITTEE INCHARGE & SIGNATURE | IQAC COORDINATOR (SEAL & SIGNATURE) |
|---|---|---|
| **DR. SIRISHA E** | | |

For Reference

| | | | | |
|---|---|---|---|---|
| Criterion I | Curricular Aspects (planning &Implementation) | | Criterion V | Student Support & Progression |
| Criterion II | Teaching Learning & Evaluation | | Criterion VI | Governance |
| Criterion III | Research, Innovations & Extension | | Criterion VII | Institutional Values & Best Practices |
| Criterion IV | Learning Resources and Infrastructure | | | |


ఆంధ్రి
Sp Adobe Spark

*సంపాదకుని నుంచి,*

ఆంధ్రి పత్రిక ప్రథమ సంచిక చదువుతున్న వారందరికీ ముందుగా దీపావళి శుభాకాంక్షలు. శ్రీ వేంకటేశ్వర కళాశాలలో తెలుగు విభాగం పత్రిక ఆంధ్రి. కళాశాలలోని విద్యార్థులలో తెలుగులో రచనలు చేయడానికి సృజనాత్మకత పెంచడానికి వేసిన ఒక చిరు అడుగు . తెలుగు భాషకు మా వంతైన కృషి, సేవ. మాధ్యమంగా భాష, సేవకు మా చిన్న నివాళి. మా ఈ తొలి ప్రయత్నాన్ని ఆదరిస్తారని మా తొలి ప్రయత్నపు తప్పులను క్షమిస్తారని ఆశిస్తున్నాను . మాకు ఈ ప్రయత్నంలో మాకు సదా తోడ్పాటు అందిస్తూ మాకు ప్రేరణ అందించిన మా గురువులు తెలుగు విభాగాధిపతి డా|| శ్రీ ఏల్చూరి మురళీధరరావు గారికి మా అధ్యాపకులు డా|| శ్రీమతి శిరీష ఈడ్పుగంటి గారికి మేము సదా కృతజ్ఞులము.

ఇట్లు మీ,
మోనిష్ షణ్ముఖ్ కాశ్యప్,
సంపాదకుడు, ఆంధ్రి పత్రిక,
శ్రీ వేంకటేశ్వర కళాశాల, కొత్త ఢిల్లీ .

## *పుటలలో,*


1)ఆయ్ మేము గోదారోళ్లమండి– లోవరాజు బర్ల .

2)సొగసు చూడ తరమా – మోనిష్ షణ్ముఖ్ కాశ్యప్ అక్షింతల.

3)నేటి విద్యార్థులం – హేమశ్రీ.

4)కవితా పద కుసుమం – మణ్రీత్ పటేల్ నన్నపునేని.

5) నా స్ఫూర్తి – వెంకట శివ రామ్ పాండే కాలివేల.

6)గోల్కొండ యాత్ర – లోవరాజు బర్ల

అనుబంధం– శ్రీ వేంకటేశ్వర కళాశాల తెలుగు విభాగ ఉపాంగం తెలుగు భాష పరిషత్తు వార్షికోత్సవం– వివరాలు, ఛాయాచిత్రాలు .



# ఆయ్... ! మేము గోదారోళ్లమండి.

**–లోవరాజు**

ఆయ్..! అందరికి నమస్కారమండి.మీకు ఇప్పటికే అర్థమయ్యి ఉంటుంది నేను దేని గురించి చెప్పబోతున్నాని.అవును మీరు అనుకున్నది నిజమే. గోదారోళ్ళు అనగానే వెంటనే గుర్తువచ్చేది గోదారోళ్ళ వంటకాలు,వాళ్ల మర్యాదలు,వాళ్ల మంచితనం.గోదావరి నది జలాలు స్వచ్ఛంగా ఉంటాయో లేదో తెలియదు గాని ,అక్కడి ప్రజల మనసులు మాత్రం శుద్ధి చేసిన మంచి నీళ్ళ కంటే స్వచ్ఛంగా ఉంటాయి. గోదావరి నది ఎంత విశాలంగా ఉంటుందో వాళ్ల మనసులు కూడా అంతే విస్తారంగా,విశాలంగా ఉంటాయి. ఇక్కడి నుంచే ఎంతో మంది గొప్ప గొప్ప వ్యక్తులు పుట్టుకొచ్చారు.మరెన్నో ఉద్యమాలకు నిలయం మరియు పుట్టినిల్లు ఈ గోదావరి జిల్లాలు.గోదావరి జిల్లాలకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉంది.ఎందుకంటే ఆర్థిక సామాజిక రాజకీయంగా ఈ రెండు జిల్లాలు మిగతా అన్ని

జిల్లాల కంటే ఎంతో ముందు ఉన్నాయి. ఇంకా ఎంతో పురోగతి సాధించినటువంటి జిల్లాలు.మరీ ముఖ్యంగా రాజకీయంగా ఈ రెండు జిల్లాలు చాలా కీలకమైనవి.

రాష్ట్రంలోని అనేక రాజకీయ శక్తులు ఈ రెండు జిల్లాల్లో పైచేయి సాధించడం కోసం ఎన్నో కసరత్తులు చేస్తాయి.ఈ జిల్లాలు ఎంత కీలకం అంటే ఈ రెండు జిల్లాల్లో ఏ పార్టీ పైచేయి సాధిస్తే ఆ పార్టీయే రాష్ట్రంలో అధికారం లోకి వచ్చేయంత కీలకం.ఎందుకంటే ఈ రెండు జిల్లాలు కలిపి మొత్తం 34 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి.ఆర్థిక రంగంలో కూడా రాణించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వలె నిలుస్తున్నాయి.ఇక్కడ జనాభా ఎక్కువగా ఉండడం వలన ఆర్థిక లావాదేవీలు ఉండడంతో ఆదాయం కూడా ఎక్కువగా ఉంటుంది.ఆంధ్ర ప్రదేశ్ లో ఎక్కువ జనాభా ఉన్న జిల్లా తూర్పు గోదావరి.ఇక్కడ కంపెనీలు పెట్టడానికి కూడా ఎంతో అనుకూలమైన వాతావరణం,ఇంకా సౌకర్యాలు కలిగి ఉండడం గొప్ప విషయం.గోదావరి నది ఎక్కువ శాతం ఈ రెండు ప్రాంతాల్లో ప్రవహించడం వలన ఇక్కడ వ్యవసాయానికి ,అనేక రకాల పంటలు పండించడానికి ఢోకా లేకుండా పోయింది.నదీ పరివాహక ప్రాంతాలు కావడంతో ఇక్కడి నేలలు ఎక్కువ సారత్వం కలిగివుంటాయి.అది వ్యవసాయానికి ఎంతో అనుకూలమైన పరిస్థితులు.ఈ విధంగా వీళ్ళు రాజకీయంగానే కాకుండా ఆర్థికంగాను ఎంతో పురోగతి సాధించి,రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కుడా ఎంతగానో తోడ్పడుతున్నారు.

గోదారోళ్ళు ఆర్థిక రాజకీయ రంగాలలో మాత్రమే కాకుండా సామాజికంగాను,సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడడంలోను వీళ్ళు ఎంతో దోహదపడిన వారు.ముఖ్యంగా వీరు తెలుగు భాషకు,తెలుగు భాష అభ్యున్నతికి చేసిన సేవలు,కృషి వెలకట్టలేనిది.ఆంధ్రప్రదేశ్ లో ఎక్కువ అక్షరాస్యత కలిగిన జిల్లాలు గోదావరి జిల్లాలే. దీనిబట్టి అర్థం చేసుకోవచ్చు గోదావరి ప్రజలు ఎంతో అభివృద్ధి ,పరిపక్వత చెందిన ప్రజలు అని.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే వారు తెలుగు భాష కు ,తెలుగు సాహిత్యానికి, తెలుగు భాష అభ్యున్నతికి ,మన సంస్కృతీ సాంప్రదాయాలకు వారు చేసిన సేవ అమోఘం.ఎన్నో సంస్కృతులకు,సంప్రదాయాలకు పుట్టినిల్లు ఈ గోదావరి గడ్డ. తెలుగు రాష్ట్రాల్లో

సంప్రదాయం అనగానే గుర్తొచ్చేవి గోదావరి జిల్లాలు మాత్రమే గానీ మరేతర జిల్లాలు కాదు.సంక్రాంతి అనగానే మనందరికీ గుర్తొచ్చేవి కోడి పందాలు.అలాంటి కోడి పందాలకు పెట్టింది పేరు గోదావరి జిల్లాలు.బయట వారు వచ్చి అక్కడి ప్రజలు సంక్రాంతి జరుపుకోవడం చూస్తే ,"నేను ఎందుకు జిల్లాల్లో పుట్టలేదు" అనుకోవడం తప్పదు.అక్కడ ఆచార వ్యవహారాలు, ప్రజల కట్టుబాట్లు , సాంప్రదాయాలు ఆ విధంగా ఆకర్షిస్తాయి మరి.అక్కడ స్త్రీలు అయితే చక్కగా సాంప్రదాయంగా చీర కట్టుకుంటారు. అమ్మాయి అయితే లంగా వోణి ధరిస్తారు.పురుషుల అయితే పంచె కట్టు కడతారు.ఈ విధంగా పిల్లా పాపలతో,కుటుంబ సభ్యులతో ఆటపాటలతో సుఖ సంతోషాలతో పండుగలు జరుపుకుంటారు.ఈ విధంగా వారు మన కనుమరుగవుతున్న సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్నారు.

ఇక తెలుగు భాష కు వారు, సాహిత్యానికి వారు చేసిన  సేవలు,కృషి వెలకట్టలేనిది.ఆనాటి నన్నయ నుంచి మొదలుకుని నేటి ఆధునిక కవితాయుగ మహులు విశ్వనాథ సత్యనారాయణ, వేటూరి సుందరరామమూర్తి వరకు ఎందరో మహానుభావులు సేవలు అనేకం.ఆధునిక పద్య సాహిత్యాన్ని  మరొక స్థాయికి తీసుకెళ్లినటువంటి దూతలు జంటకవులు తిరుపతి వెంకట కవులలో ఒకరు ఈ జిల్లాకు చెందినవారే.గొప్ప సంఘ సంస్కర్త, తెలుగు పునరుజ్జీవనకు కృషి చేసి,తెలుగు భాష పునరుజ్జీవన ఉద్యమ పితామహుడిగా పేరుగాంచిన కందుకూరి వీరేశలింగం కూడా ఈ మహా గడ్డపై పుట్టిన బిడ్డే.బహు సంగీత గాత్ర వాయిద్యకారుడు,కర్ణాటక గాయకుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ కూడా గోదావరి జిల్లాకు చెందిన వ్యక్తే.న్యూ ఢిల్లీ లోని దక్షిణ ఢిల్లీ లో ఒక మెట్రో స్టేషన్ కు పేరు దుర్గాబాయి దేశ్ ముఖ్.ఎక్కడో మారుమూల పుట్టిన దుర్గాబాయి అనే స్త్రీ పేరు రాష్ట్రాలు దాటి దేశ రాజధానిలో వెలిసింది అంటే ఆమె చేసిన సేవలు ,కృషి సామాన్యమైనవి కావు.ఇంతటి మహోన్నత కీర్తిని సాధించిన దుర్గాబాయి మా గోదావరి జిల్లాలోని కాకినాడ లో నే జన్మించింది అని చెప్పుకోవడం మాకు ఎంతో గర్వం ఇంకా అదృష్టం కుడా.ఇంకా ఎంతో మంది వారు చేసిన గొప్ప పనులు వలన వారికి మాత్రమే కీర్తిని తెచ్చిపెట్టడమే కాకుండా,గోదావరి జిల్లాలకు మరియు తెలుగు

రాష్ట్రాలకు ఇంకా తెలుగు భాష కు ఎనలేని కీర్తిని,గౌరవంను తెచ్చి పెట్టాయి.

గోదారోళ్ళు అనగానే గుర్తొచ్చే విషయం 'పులస' చేప పులుసు తో పాటు గోదారోళ్ళ ఎటకారం తో కూడిన "యాస".ఇవన్నీ చెప్పిన నేను కుడా ఒక గోదారోడ్నే అని చెప్పుకోవడానికి నాకు చాలా గర్వంగా ఉంది.తెలుగు సాంప్రదాయాలను పాటించి కాపాడుతూ వస్తున్న గోదారోళ్ళ కోసం.......

"ఆయ్...!మేము గోదారోళ్ళమండీ..
ఆయ్...!మేము గోదారోళ్ళమండీ...
మా మనుషులు మిన్నండి
మా మనసులు వెన్నండి..
ఉప్పు కారం మాటేమో గానీ..ఈ..ఈ...
ఎటకారం మాకు ఎంతో రుచండీ.. ఈ
ఆయ్..!మేము గోదారోళ్ళమండీ....
పెద్దలంటే మాకు ఇదండీ...
మాకు పేద గొప్ప బేధం లేదండీ..
కులము,గోత్రం మాట ఎట్టున్నా...
ఆ.... మాకు ఊరంతా చుట్టాలేనండీ.....
అభిమానం మా ఇంటి పేరండీ.. ఈ..ఈ..
ఆథిధ్యం మా ఆరో ప్రాణమండీ...".

# సొగసు జూడ తరమా

- మోనిష్ షణ్ముఖ్ కాశ్యప్

శిశుర్వేత్తి పశుర్వేత్తి వేత్తి గానరసం ఫణి:

*అని వర్ణించిన కవి సరిగ్గా వర్ణించాడు, భగవంతున్ని అందుకనే అనేక మోక్ష మార్గముల యందు సంగీత మార్గము బహు ప్రాచుర్యము బహుళ జనాదరణ పొందినది అని చెప్పుకోవచ్చు.ఆ మార్గము ను అనుసరించి మోక్షమునొసగిన మహాత్ములెందరో ఉన్నారు. దక్షిణాత్యములో సంగీతము పదమూడో శతాబ్దము నుంచి రూపు చెందడం ఆరంభమైంది. ఆ సంగీతాన్నే కర్ణాటక సంగీతం అని కొంతమంది వర్ణించారు.*

*కర్ణాట సామ్రాజ్యము నందు అభివృద్ధి జరిగినందున కర్ణాటక సంగీతమని ఒక బలమైన వాదన. ప్రముఖ సంస్కృత భాష కవి సారంగదేవుని అభిప్రాయములో కర్ణాటక అన్న పదముకి* ***కర్ణ ఇతి అట హ కర్ణాట హ*** *అని నిర్వచించాడు. అంటే చెవులకింపైనది ఏదైనా కర్ణాటక సంగీతమే అని భావము. తమిళ వాఙ్మయం లో కర్ణాట అనే పదము కి కరు అంటే ఎత్తు అని నాడు అంటే భూమి అని అర్ధము కరునాడే కర్ణాటము అయ్యింది అని అటు తూర్పు కనుమలు నుంచి కావేరి పరివాహక ప్రాంతమంతా ఎత్తైన పీఠభూములే కాబట్టి కర్ణాటకమనే పేరు వచ్చింది అని కొంతమంది అభిప్రాయము.*

అత్యంత మధురముగా నుండే ఈ సంగీతము నందు బహు సేవ దురంధరులు, సంగీత త్రిమూర్తులైన త్యాగరాజ,శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్లలో తెలుగు భాష లో ప్రెక్కు కీర్తనలు రాసిన వాగ్గేయకారుడు రామ భక్తుడు త్యాగరాజు.అయన ఇంచుమించుగా ౨౪౦౦౦(24000) కీర్తనలు వ్రాసి పాడినట్లు చారిత్రకారుల నిర్ణయం కానీ కేవలం ౭౦౦(700) కృతులు మాత్రమే నేడు అందుబాటులో ఉన్నాయి. అయన కీర్తనలు కొన్నే ఉన్నను అవి ఆయన పాండిత్యానికి గాని ఆయన భక్తికి గాని ఆయన సంగీత విద్య యొక్క జ్ఞానము ను పరిశీలించునకు కొలబద్దలు లేవు. ఆయన సమకాలీకులలోను అమిత గౌరవము పొందినారు.వారి రచనలలో చాలా వరకు తెలుగులోనే రచించారు. కొన్ని కృతులను మాత్రము సంస్కృతంలో రచించారు. ఆయన పాడిన, వాడిన తెలుగు అత్యంత సుమధురంగా ఉంటుంది, అదే కాలంలో దక్షిణాంధ్ర యుగము జరుగుతుండడం మరో విశేషం, వారి పూర్వికులు నేటి ప్రకాశం జిల్లా నుంచి తమిళ భూములకు వలస వెళ్లినట్టు తెలుస్తోంది,ఆయన తిరువారూర్ లో జన్మించినట్లు తెలుస్తోంది. ఆయన సంగీత శిక్షణ శొంఠి వెంకటరమణయ్య వద్ద పొందినట్టు తెలుస్తోంది. త్యాగరాజులు వారు బాల మేధావులు కేవలం పద్నాలుగు ఏళ్ళ వయస్సులో నమో నమో రాఘవాయ అను కీర్తనను సంస్కృతం లో రచించారు.ఆయన కీర్తనలు

మాత్రమే కాక **నౌకా చరితము** మరియు **ప్రహ్లాద చరితము** అనే రెండు యక్షగానాలు కూడా రచించారు.

క్లుప్తంగా విషయానికి వొస్తూ ఆయన ఘన పంచరత్న కీర్తనలందునున్న భక్తి వైరాగ్య రసాలు సమపాళ్ళలో ఉండుటనే కాక ఆయన తత్వం కూడా బహు బాగుగా ఉంటుంది. **రానిది రాదు సురాసురులకైనా** అనే కీర్తనలో అయన కర్మ సిద్ధాంతము ను వర్ణించిన విధానము చాలా అందంగా ఉంటుంది.అలాగే ఆయన రచించిన ప్రెక్కు కీర్తనలందు భక్తి వైరాగ్య భావాలు అందంగా



St. Thyagaraja (1767 – 1847)

వర్ణింపబడ్డాయి.ఆయన పంచరత్న కృతులలో ఒకటైన **దుడుకుగల నన్నే దొరకొడుకు బ్రోచురా** లో స్వనింద ఆ కాలము లోని సాంఘిక పరిస్థితులు చక్కగా వర్ణింపబడ్డాయి. **మనసా ఎటులోర్తునే** అనే కీర్తన లో మానవుని లోపల జరిగే స్వఘర్షణ గూర్చి చెప్పారు.ఇక ఆయన కృతులైన జ**గదానంద కారక, కనకన రుచిరాలో** రాముని మరియు కృష్ణుని అందాన్ని వర్ణించడం అందులోను రాముని గుణాన్ని ఆవిష్కరించారు.ఇక **సొగసు జూడ తరమా** కృతిలో రాముని అందాన్ని చక్కగా వర్ణిస్తారు ఇక **నగుమోము గనలేని నా జాలి** లో రాముని దర్శించలేని తన ఆవేదనను వెళ్లగక్కుతాడు. **చక్కని రాజ మార్గము** అనే కృతిలో ఆయన వర్ణన అద్వితీయం. త్యాగరాజులవారి ఉత్సవ సంప్రదాయ కృతులు మరియు దివ్యనామ సంకీర్తనలు దక్షిణ దేశం అంతా ప్రాచుర్యం పొందినవే.

ఆనతి మరాఠా ప్రభువు సర్ఫోజి అతని కొలువులో త్యాగయ్యకు స్థానం ఇస్తాను అంటే దానిని తృణప్రాయం వలే భావించి వదిలివేశారు ఆ సమయం లోనే **నిధి చాలా సుఖమా రాముని సన్నిధి సుఖమా** అనే కృతిని ఆలపించి ఆయన పిలిచినను పోక రాముని సేవలోచింతాక్రాంతులైనారు. నారదముని వద్ద నుంచి స్వరార్ణవం అనే సంగీత మర్మములు తెల్పే పుస్తకమును

అనుగ్రహింప జేసుకున్నారని ప్రతీతి. ఎందరో మహానుభావులు అనే కృతి తెలియని తెలుగువాడు లేదంటే అతిశయోక్తి కాదేమో.

ఆయనంత సొగసుగా సంగీతం చెప్పు వాడు లేడంటే ఆశ్చర్యాత్మకము ఏమికాదు. ఆయన రచనల లోని రామ వర్ణింపజాలమా. ఆయన కృతులలోని మాధుర్య భావ రసములు అనిర్వచనీయం. అందుకే ఆయన కృతుల సొగసు వర్ణింప తరమా.

## నేటి విద్యార్థులం

-సాయి హేమశ్రీ కోలుకొండ

**మార్కులు తప్ప**

**మరేమి ఎరుగము మేము**

**ర్యాంకులు రాకపోతే**

బ్రతకలేము మేము

పుస్తకాలతో కుస్తీ పడి

జావాబులే బట్టీపట్టి రాసేస్తాం

అబ్బురపరిచే ఫలితాలు

అలవోకగా  తెచ్చేస్తాం

ఏడాది నేర్చినిదంతా

నెల తిరక్కుండానే మరిచి

ఏమి ఎరుగని వారిలా

పై తరగతులకు వెళ్లి

*అర్థమే కానీ జవాబులన్నీ*

*వేస్తాం వల్లె మళ్ళీ మళ్ళీ*

*పట్టి పట్టి బట్టి చంపుతాం*

*ఆనందాన్ని విద్యావిధానాన్ని*

*దివ్య తేజస్సుతో వెలిగెను నాడు*

*అపార జ్ఞాన భాండారమై*

*పెక్కులు కీర్తించే దివి పై భువి అని*

*నలందా తక్షశిలలు వెలుగొందనే*

**ప్రపంచ విజ్ఞాన నిలయాలు అయ్యే**


*మరి నేడు ఎందుకు  ఇట్లా ఆయనే*

*పక్కింటి పుల్లగూర రుచికర మాయనే*

*విదేశములు విజ్ఞాన సర్వసములాయనే*

*యెలా ఈ దుర్గతి దుస్థితి భారమయనే*

*కాసులు నుంచి పూర్వ వైభవమది ఏ నాటికిన్.*





# కవితా పద కుసుమం

– మన్ప్రీత్ పటేల్ నన్నపునేని

పుడమి జడలో పరిమళ పద కుసుమం
విశాల జగత్తు లో ప్రశాంత భావ సంద్రం
హరివిల్లు  ఎరుగని మనోహర మది వర్ణం
మధురిమ లిఖితం కమనీయ వచనం

మన హృదయపు సంధాన భాష మనం
సొగసైన రాగం రమణీయ శ్రవణం
మన ఎద పలికే సాహిత్య గంధర్వ గానం
ఇదే నే తెలుపగలిగిన నా తెలుగు గొప్పదనం



# నా స్ఫూర్తి

–వెంకట శివరాం పాండే

ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని ముందుకు పోవడమే ఒక విజేత లక్షణం అన్నారు జాక్ మా, ఆ మాటలు నన్ను , ఆయన గురించి తెలుసుకోవాలన్న కుతూహలాన్ని కలిగించింది.జాక్ మా 1964 లో చైనా లో జన్మించారు.జాక్ మా చిన్నప్పటి నుంచి కష్టపడే స్వభావాన్ని అలవర్చుకున్నాడు. ఇతను 12 ఏళ్లపుడే ఆంగ్ల భాషను నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆంగ్లంలో కాస్త పట్టు సాధించాక సొంతూరుకి దగ్గర్లోని హాంగ్జౌ నగరంలోని ఒక హోటల్‌కు తొమ్మిదేళ్లపాటు రోజూ సైకిల్ మీద వెళ్లి... పర్యటనకోసం, వాణిజ్యం కోసం చైనా వచ్చే విదేశీయులకు గైడ్‌గా ఉచిత సేవలు అందించేవాడు. ఆంగ్లంలో తన నైపుణ్యాల్ని మెరుగు పరుచుకోవడానికి అద్భుత అవకాశం గా భావించి అలా చేసేవారు జాక్. గైడ్‌గా పనిచేసిన తొమ్మిదేళ్లలో జాక్‌లో ఎంతో మార్పు వచ్చింది. అతడు చైనాలో ఉంటూనే ప్రపంచాన్ని అర్థం చేసుకున్నారు. గురువుల దగ్గర, పుస్తకాల్లోనూ నేర్చుకున్నవాటికి భిన్నమైన అంశాల్ని విదేశీ పర్యాటకుల నుంచి నేర్చుకున్నాడు.

ఆయన జీవితం లో జరిగిన ఒక సంఘటన నాకు ప్రేరణ ను రేకెత్తించింది.ఆయన లో అన్ని మన మంచికే అన్న తత్త్వం నన్ను బాగా ఆకర్షించింది.ఆయన నిరుద్యోగిగా ఉన్న సమయం లో దరఖాస్తు చేసిన ౩౦ ఉద్యోగాలు కు ప్రయత్నించగా అన్ని చోట్ల తిరిసకరించబడ్డారు.ఒక మారు ఆయన ఊర్లో కే ఫ్ సి నెలకొల్పినప్పుడు 24 మంది ప్రయత్నించగా 23 మందికి  ఉద్యోగం రాగా ఆయన ఒక్కరే తిరస్కరించబడ్డారు,కానీ నిరాశకు లోను కాక ఆయన తన మిత్రుడి తో కలిసి అలీబాబా అనే అంతర్జాల వాణిజ్య వ్యాపారాన్ని ప్రారంభించారు.అది ఆయనని ప్రపంచం  ధనవంతులలో ఒకరిని  చేసింది.ఆయన కి ౩౦ ఉద్యోగాలలో ఏ ఒక్క ఉద్యోగం వచ్చి ఉంటే  నేడు అలీబాబా ఉండేది కాదు. అన్నిట్లో ఉద్యోగం రాలేదు అని ఆయన నిరాశ చెందక ప్రయత్నించారు  కాబట్టి ఆయన నేడు ప్రపంచంలో ఒక పెద్ద పారిశ్రామికవేత్త ని చేసింది.అదే నాకు ఈనాటికి స్ఫూర్తి ని రేకెత్తిస్తుంది.



# గోల్కొండ యాత్ర

*–లోపరాజు*

అదో సందిగ్ధ కాలం అప్పుడు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన రోజులవి,అందరిలానే ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత ఏమి చెయ్యాలి ఎక్కడ చెయ్యాలి అనే ప్రశ్నలు నన్ను నా మది లో కలవరపెడుతున్న సమయమది.అదే సమయంలో అజీమ్ ప్రేమజీ విశ్వవిద్యాలయం లో ప్రవేశ పరీక్ష కోసం అప్పుడే హైద్రాబాదు వెళ్లవలసి వచ్చింది . పరీక్ష కి ముందురోజే హైద్రాబాదు రైలు బండి ఎక్కాను,నా ప్రయాణం ప్రారంభించాను,నేను హైదరాబాద్ వెళ్లడం అదే మొదటిసారి, అక్కడే ఉన్న నా మిత్రుడు ఇంట్లో బస

చేశాను.మరుసటి రోజు ఉదయం నేను నా మిత్రుడు పరీక్ష జరిగే ప్రదేశానికి మేము ఇద్దరం వెళ్ళాము.నేను పరీక్ష పూర్తి చేసి వచ్చిన తర్వాత నా మిత్రుడు అలా బయటకు వెళ్దాం అన్నాడు.

అందరిలా నాకు కొత్త కొత్త ప్రదేశాలు చూడాలనే కుతూహలం కానీ ఆకాంక్ష ఉండేది కాదు,కానీ లేక లేక భాగ్యనగరానికి వొచ్చాను,ఇంటికి వెళ్లిన తర్వాత భాగ్యనగరంలో ఎం చూసావు రా అని బంధు మిత్రులు అడిగే ప్రశ్నలు నన్ను గోల్కొండ వైపు నడిపించాయి.నా మిత్రుడు కూడా బాగా ఒత్తిడి చేయడంతో కాదనలేక పోయాను.ఖాళీ కడుపుతోనే మిట్ట మధ్యాహ్నపు ఎండ పై సాహసం చేస్తూ మేము గోల్కొండ కు చేరుకున్నాం.అక్కడ కొన్ని శీతల పానీయాలు,అల్పాహారాలు తిన్నాం,ఆ తర్వాత చుట్టుపక్కల ప్రదేశాలు చూస్తుండగా ఏదో అనుభూతి నా మనస్సును హత్తుకుంది.చరిత్ర ను శిథిలమైన జ్ఞాపకాలు గుర్తుకు వొచ్చాయి.

మాకు ఇంటర్మీడియట్ లో గోల్కొండ అనే పాఠం నాకు గుర్తుకు వొచ్చి నా యాత్రకు ఉపయోగపడింది,ఆ కొండ ఎక్కుతుండగా మాలో సత్తువ క్షీణించసాగింది.ఆ వేసవి కాలపు భానున్ని ఎదిరించడానికి మా దగ్గర ఉన్న శీతల పానీయాలు,చిరు తిళ్ళు,కొనుక్కున్న హిమక్రీములు ఉపయోగ పడ్డాయి. వానకాలంలో వాన నుంచి రక్షణ ఇచ్చే గొడుగు ల మమ్మల్ని సూర్యుడు సంపూర్ణుడిగా మమ్మల్ని చుట్టుముట్టి మా సత్తువ ని కుతూహలాన్ని దెబ్బతీయ ప్రయత్నాలు సాగిస్తున్నాడు.సందర్శించడానికి వొచ్చినందు వల్ల పూర్తిగా చూడాలన్న ఆశయం మమ్ములను నడిపిస్తోంది.మా ఇంటర్మీడియట్ పాఠం కూడా ఒక రకం గా నన్ను ముందుకు నడిపిస్తుంది.

అంత ఎండలోను మా గోల్కొండ దర్శనం సజావుగా జరిగింది. చూడాలన్న మా కుతూహలం ముందు భానుడి ప్రతాపం ఓడింది.కానీ మాకు ఆ ఆదిత్యుడు గట్టి పోటీ ఇచ్చాడు కానీ కుతుబ్ షాహీ ల రాజసం మరియు వారి కట్టడాల గొప్పతనం మరియు వారి సాంకేతిక పరిజ్ఞానం నన్ను అబ్బురపరిచేలా చేసింది.ఆ జ్ఞాపకాలు నాకు ఇప్పుడికి గుర్తువొస్తూ ఉంటాయి.ఆ శిథిలమైన చరిత్ర ను చూస్తే వారి వైభవం ముందు ఇప్పుడు ఏవి సాటి రావని అనిపిస్తుంది

# అనుబంధం- తెలుగు భాషా పరిషత్తు వార్షికోత్సవం.




ఆ నాటి సభలో శ్రీ వేంకటేశ్వర కళాశాల ప్రాంశు పాలకురాలు డా|| శ్రీమతి హేమలతారెడ్డి, పూర్వ జాతీయ సమాచార కమిషనర్ ఆచార్య శ్రీ మాడభూషి శ్రీధరాచార్యులు, ఢిల్లీ జిల్లా న్యాయమూర్తులు శ్రీ ఎ ఎస్ జయచంద్ర, ప్రముఖ రచయిత్రి శ్రీమతి పప్పు శాంతాదేవి గార్లు.



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఆరంభిస్తున్న శ్రీ జయచంద్ర గారు మరియుశ్రీ మాడభూషి శ్రీధరాచార్యులు గారు.




గౌరవ న్యాయమూర్తులు శ్రీ జయచంద్ర గారికి కళాశాల తరపున జ్ఞాపిక అందజేస్తున్న సభాధ్యక్షురాలు మరియు కళాశాల ప్రాంశు పాలకురాలు శ్రీమతి డా|| హేమలతారెడ్డి గారు .

*Peeyush Pahade,m – 9922995186,peeyush20864@gmail.com*



ప్రముఖ రచయిత్రి శ్రీమతి పప్పు శాంతాదేవి గారికి జ్ఞాపిక అందజేస్తున్న సభాధ్యక్షురాలు మరియు కళాశాల ప్రాంశు పాలకురాలు శ్రీమతిడా|| హేమలతారెడ్డి గారు.



పూర్వ జాతీయ సమాచార కమిషనరు ఆచార్య శ్రీ మాడభూషి శ్రీధరాచార్యులు గారికి జ్ఞాపిక అందజేస్తున్న సభాధ్యక్షురాలు మరియు కళాశాల ప్రాంశు పాలకురాలు శ్రీమతి డా|| హేమలతారెడ్డి గారు.



సభాధ్యక్షురాలు మరియు కళాశాల ప్రాంశు పాలకురాలు శ్రీమతి డా||

హేమలతారెడ్డి గారికి జ్ఞాపిక అందజేస్తున్న ప్రముఖ రచయిత్రి శ్రీమతి పప్పు శాంతా  దేవి గారు.



ప్రసంగిస్తున్న కళాశాల తెలుగు విభాగాధిపతి డా|| శ్రీ ఏల్చూరి మురళీధర రావు గారు.




ప్రసంగిస్తున్న సభాధ్యక్షురాలు మరియు కళాశాల ప్రాంశు పాలకురాలు శ్రీమతి డా|| హేమలతారెడ్డి గారు.



ప్రసంగిస్తున్న పూర్వ జాతీయ సమాచార కమిషనర్ ఆచార్య శ్రీ మాడభూషి శ్రీధరాచార్యులు గారు



ప్రసంగిస్తున్న ప్రముఖ రచయిత్రి శ్రీమతి పప్పు శాంతాదేవి గారు



ప్రసంగిస్తున్న ఢిల్లీ జిల్లా న్యాయమూర్తులు శ్రీ ఎ యస్ జయచంద్ర గారు .

తెలుగు భాషా పరిషత్తు శ్రీ వేంకటేశ్వర కళాశాలలోని తెలుగు భాషా విభాగం యొక్క ఉపాంగం. దీని ద్వారా కళాశాల లోని తెలుగు విద్యార్థులందరి మధ్య స్నేహం మరియు ఐకమత్యం పెంచుకోవడానికి, ఒకరితో ఒకరు పరిచయం పెంచుకోవడానికి, ఆలోచనలు పెంపొందించుకోవడం, గౌరవమైన రీతిలో చర్చలు జరుపుకోవడానికి ఏర్పడిన వేదిక. ఈ వేదిక యొక్క వార్షికోత్సవం మార్చి 31, 2019 న జరిగింది. ఈ వార్షికోత్సవ వేడుకకు ముందు ఎన్నో సాంస్కృతిక మరియు పోటీ కార్యక్రమాలు జరిగాయి. మార్చి 30
వ తేదీన పద్య పఠనం, వ్యాసరచన, చరవాణిలో తెలుగులో వ్యాసరచన, ప్రహేళిక, విషయ గోష్టి రంగవల్లిక మొదలగు కార్యక్రమాలు జరిగాయి.

మార్చి 31 న జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ సమాచార కమిషనరు ఆచార్య శ్రీ మాడభూషి శ్రీధరాచార్యులు, ఢిల్లీ జిల్లా న్యాయమూర్తులు శ్రీ ఎ యస్ జయచంద్ర, ప్రముఖ రచయిత్రి శ్రీమతి పప్పు శాంతా దేవి విచ్చేసారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షురాలుగా కళాశాల ప్రాంశుపాలకురాలు డా|| శ్రీమతి హేమలతారెడ్డి గారు వ్యవహరించారు. ఈ కార్యక్రమం మొదటిగా ప్రార్థన తో మొదలై అతిధులను వేదిక మీదకు ఆహ్వానించిన పిమ్మట జ్యోతి ప్రజ్వలన తో కొనసాగింది. ఆ తర్వాత సభాధ్యక్షులు ద్వారా అతిధులను దుసలువా మరియు జ్ఞాపిక తో సత్కరించడం జరిగింది.. ఆ తర్వాత అతిధులు ప్రసంగించారు. మొదటగా శ్రీ మాడభూషి శ్రీధరాచార్యులు గారు ప్రసంగించారు వారు ఆధునిక కాలంలో తెలుగు భాష పరిస్థితులు సవాళ్ల గురించి చర్చిస్తూ ఢిల్లీలో తెలుగు భాష ప్రాముఖ్యత గురించి తెలుపుతూ శ్రీ వేంకటేశ్వర కళాశాల పాత్రను కొనియాడారు. అటు పిమ్మట న్యాయమూర్తులు శ్రీ జయచంద్ర గారు ప్రసంగిస్తూ తెలుగు భాష ప్రాముఖ్యతను వ్యక్తిత్వ వికాసం గురించి విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేసారు. అటు పిమ్మట శ్రీమతి పప్పు శాంతా దేవి గారు గత శతాబ్దంలో తెలుగు అభివృద్ధి మరియు ఇతర విషయాల గురించి తెలియజేశారు. ఆ తర్వాత కళాశాల ప్రాంశు పాలకురాలు, సభాధ్యక్షురాలైన శ్రీమతి డా|| హేమలతారెడ్డి గారు కళాశాల గురించి స్థాపనోద్దేశాల గురించి గత యాభై ఏడు ఏళ్లలో సాధించిన ప్రగతి అందులో తిరుమల తిరుపతి దేవస్థానముల పాత్ర గురించి తెలుగు విభాగం సాధించిన అభివృద్ధి గురించి తెలియజేశారు. ఆ తర్వాత తెలుగు విభాగ అధ్యక్షులు డా|| శ్రీ ఏల్చూరి మురళీధరరావు గారు మాట్లాడుతూ తెలుగు విభాగంతో తనకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కళాశాలలో తెలుగు విభాగంలో జరిగిన మార్పులను జరిపిన సదస్సులను, తెలుగుభాషను వ్యాప్తం చేయడానికి గల అవసరాన్ని తెలియజేసారు. ఆ తర్వాత సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని గెలిచిన వారికి బహుమతి ప్రధానం మరియు విందు ఏర్పాటుజేశారు. బహుమతులు పొందిన వారి చిత్రాలు మరియు ఇతర ఛాయా చిత్రాలను వచ్చే సంచికలో ప్రచురిస్తాము.

------ ధన్యవాదాలు -----

*Peeyush Pahade,m – 9922995186,peeyush20864@gmail.com*